# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 15 నవంబర్ 2024

Digital Edition


## అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలి



ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. కేసుల అనుమతి ఇచ్చే విషయంలో గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్త ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది మా డిమాండ్ అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామమని, మరి మీరు విచారణ కోరారా? అని రేవంత్ ను ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు.ఇక, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదన్నారు. వారి హయాంలో ప్రధాని తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడిని ఖండిస్తున్నామని, అలాగే గ్రామస్తుల మీద అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో ఈ జరిగిన ఘటనపై వెంటనే రేవంత్ స్పందించి అక్కడి ప్రజలతో స్వయంగా మాట్లాడాలని తెలిపారు. జరుగుతున్న ఎన్నికలపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మహారాష్ట్ర, ఝూర?ండ్ లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు.

## రాత్రికి రాత్రి కి అరెస్ట్ లు సంకెళ్లు మరిచారా?





ప్రజా గొంతుక డెస్క్ రైతులను నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదని, వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని మంత్రి పొంగులేటి చెప్పారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లు గానే ..రేపు రాజకీయ నాయకులపైనా, ప్రజలపైనా జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? అని ప్రశ్నించారు. ఎవరిపైనా దాడి జరిగినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్గా ఉన్న కలెక్టర్పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని మంత్రి పొంగులేటి అన్నారు. అధికారుల మీద దాడి అనేది మన మీద మనం దాడి చేసుకున్నట్లే అని అన్నారు. రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి అన్నారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారు? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిననాడు ఇదే పద్ధతి చేశారా? అని నిలదీశారు.ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని పొంగులేటి ప్రశ్నించారు. మల్లన్నసాగర్ లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని గుర్తు చేశారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా? అని నిలదీశారు. ఎగిసి ఎగిసి పడుతున్న కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా? అని అంటూ లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా? అని చెప్పారు.

## శ్రీవారిని దర్శించుకున్న కేజ్రీవాల్



ప్రజా గొంతుక డెస్క్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అరవింద్ కేజీవాల్ దంపతులకు వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.ఇదిలా ఉండగా ఆప్ పార్టీ స్థాపించి, సీఎం అయ్యాక మొదటిసారి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కేజీవాల్. సతీసమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. ఇక ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయిన కేజీవాల్ బెయిల్ పై బయటకువచ్చి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి అతిషిని సీఎంగా చేశారు.



## 5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం

ప్రజా గొంతుక డెస్క్ విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. జవహర్లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత. నవీన భారత రూపశిల్పి నెహ్రూ. రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించాం" అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## వాట్సాప్‌ను బ్యాన్ చేయాలంటూ పిల్.. తిరస్కరించిన సుప్రీం కోర్టు

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధించేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధించేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం ఆ పిటిషన్ను తోసిపుచ్చింది.వాట్సప్పై నిషేధం విధించాలని కోరుతూ కేరళకు చెందిన ఓ సాఫ్ట్వేర్ ఇంజినీర్ అక్కడి హైకోర్టును ఆశ్రయించాడు. ఐటీ నిబంధనలు-2021 పాటించడం లేదని ఆరోపించాడు. యూజర్ వైపు మార్పులు చేసే ఆస్కారం ఉందని, సందేశం మూలాలు కనుక్కోవడం కూడా సాధ్యంకాదని పేర్కొన్నాడు. వ్యక్తిగత గోప్యతకు సంబంధించి యూరప్లో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తోన్న వాట్సప్, భారత్లో మాత్రం ఇక్కడి చట్టాలను పాటించేందుకు నిరాకరిస్తోందని చెప్పాడు. అయితే, ఇది తొందరపాటు చర్యగా పేర్కొన్న కేరళ హైకోర్టు.. ఆ పిటిషన్ ను తోసిపుచ్చింది.ఇదే విషయంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన పిటిషనర్.. పౌరుల ప్రాథమిక హక్కులను వాట్సప్ ఉల్లంఘిస్తోందని, జాతీయ ప్రయోజనాలకు ముప్పుగా మారిందని ఆరోపించాడు. సాంకేతికతను మార్చుకోకుండా, ప్రభుత్వానికి సహకరించకుంటే దేశంలో దీని కార్యకలాపాలను నిషేధించాలని సూచించాడు. ఇటువంటి అనేక వెబ్సైట్లు, మొబైల్ యాప్లను కేంద్రం నిషేధించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిని పరిశీలించిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. ఆ పిల్ను కొట్టివేసింది.

# వివాహానికి పుస్తె మట్టెలు అందజేత.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో,

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 14 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన నారాయణ గారి స్వామి పోచమ్మ దంపతుల కుమార్తె అర్చన వివాహానికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిజెపి ఉపాధ్యక్షులు నారాయణ గారి వినోద్ కుమార్, గ్రామ బూత్ అధ్యక్షులు ప్రభు, బిజెపి నాయకులు శ్రీ పాల్,కృష్ణ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 14:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పోతులబొగుడ గ్రామంలో నిరుడి నర్సమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న శివంపేట మండల మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి కుటుంబానికి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లె నర్సింలు ,పందుల వెంకటేష్ , బాయికాడి నెల్లూరు ,బాయికాడి వెంకటేష్ ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 14:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికిందాల్లా పూర్ దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఈవో శశిధర్ విజ్ఞప్తి చేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము కొండపై ధ్వజస్తంభం నుంచి మొదటి పార్కింగ్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయాలని కార్య నిర్వహణ అధికారి తన సొంత నిధులతో 50,000 వేల రూపాయలు అందజేశారు. కాగా 50 టన్నుల కంకర, 50 టన్నుల డస్ట్, 250 సంచుల సిమెంట్ బస్తాలు విరాళంగా అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## రగ్బీ క్రీడలో దివ్య జాతీయ స్థాయికి ఎంపిక.



చేగుంట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 14:

మేడ్చల్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికల విభాగంలో రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పి. దివ్య జాతీయ స్థాయికి ఎంపికైనట్టు పిడి శారదా తెలిపారు. ఈ సందర్భంగా దివ్య ను చేగుంట మండల విద్యాధికారి నీరజ, ఉపాధ్యాయులు అభినందించారు.

# తెలంగాణ రాష్టంలో రైతులను నట్టేట ముంచుతున్న రేవంత్ సర్కార్.దొడ్డి తాతారావు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ రాష్టంలో ఏ ఒక సంక్షేమ పథకాన్ని కూడా సరిగ్గ అమలు చేయాలేని అసమర్థ పాలన కాంగ్రెస్ పార్టీదే.బి.అర్.ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మూడు సంవత్సరాలు కరోనా మహమ్మారి వచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలకుతళం చేసిన కూడా ఏ ఒక్క సంక్షేమ పతకాన్ని ఆపకుండా అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ కే సాధ్యమైంది.రైతుల కోసం రైతు బంధు.రైతు బీమా.రైతు వేదిక.రైతు రుణమాఫీ.రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సకాలంలో ఎరువులు పంపిణీ సకాలంలో సబ్సిడీ రైతు పనిముట్లను అందించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా అభివృద్ధి చేసిన కెసిఆర్ కానీ నేడు తెలంగాణ రాష్టంలో రేవంత్ సర్కార్ లో కుంటుబడిన సంక్షేమ పథకాలు లబో దిబో అని అర్థనాదాలు చేస్తున్న బడుగు బలహీన వర్గాల రాష్ట్ర ప్రజలు,రైతన్నల గురుంచి,యువకుల గురుంచి,మహిళలు గురుంచి రేవంత్ సర్కార్ చిన్న చూపు చూస్తూ గుడ్డి నిద్రపోతున్న రేవంత్ సర్కార్..

## ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం త్రిపురారం మండలం రూప్లా తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో భారత ప్రథమ ప్రధాని దివంగత జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రపంచ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా త్రిపురారం మండల ధర్మ రక్షా ఫౌండేషన్ అధ్యక్షులు ధనావత్ గోవింద్ నాయక్ మరియు మండల ప్రధాన కార్యదర్శి ధనావత్ లచ్చు నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోవింద్ %ఉ% లచ్చు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని, వారు పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని, అలాగే పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులు గర్వపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఫౌండేషన్ బృందానికి ప్రధాన ఉపాధ్యాయులు రమణ విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు అరుణ సాయి దత్తు అన్వేష్ పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో సమగ్ర కుటుంబ సర్వే



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ పైలాన్ కాలనీలోని నదికొండ చైర్ పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ నివాసంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కులాల సర్వే పూర్తయింది. ఈ సర్వేలో మున్సిపల్ కమీషనర్ డి.శ్రీను, మరియు సూపర్వైజర్లు హాజరయ్యారు, ఎన్యూమరేటర్ (ఈ బి0024),యన్ యాదగిరి,డేటాను పూరించారు

# గోనె సదానందం పై కేసు పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్, వారికి వచ్చిన సమాచారం మేరకు మడిపల్లి గ్రామానికి చెందిన యాకాంబరంటూ వీలర్ పై 2 క్వింటాల పిడిఎస్ బియ్యం అప్పారావుపేట గ్రామానికి చెందిన గోనె ఆనందం రైస్ మిల్ లో విక్రయించడానికి తీసుకురాగ యాకాంబరం ఎక్సెల్ బైక్ ను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశామని అదేవిధంగా రైస్ మిల్లు ఓనర్ గోనె ఆనందం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

## రెడ్లవాడలో బెల్లం పటికి పట్టివేత కిరణ్ కుమార్ పై కేసు నమోదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ పక్క సమాచారం మేరకు అక్రమంగా బెల్లం మరియు పట్టికీ నిలువ ఉన్నాయన్న సమాచారం మేరకు రెడ్లవాడ గ్రామానికి చెందిన కొడితల్ కిరణ్ కుమార్ , ఇంట్లో నిలువ చేసిన బెల్లం మరియు పట్టికి సుమారు 30,000 విలువ ఉంటుందని బెల్లం పటికి స్వాధీన పరుచుకుని కిరణ్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

## 28వ డివిజన్ వసంత్ విహార్ ఫేస్-1 కాలనీలో అండర్ డ్రైనేజ్ పనుల కోసం ఎస్టిమేట్ పరిశీలించిన కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

బడంగ్ పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్ వసంత్ విహార్ ఫేస్–1 కాలనీలో అండర్ డ్రైనేజ్ సదుపాయం కల్పించేందుకు కార్పొరేటర్ మరియు బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఈ రోజు కొలతలు, ఎస్టిమేట్స్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి, అమడపురం రాజు గౌడ్, వేణు గోపాల్ గౌడ్, కె. శ్రీ హర్ష, నరిమళ్ళ శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రోహిత్, తిరుమలయ్య, చారి, రామ్ రెడ్డి, శ్రీశైలం, పర్వతయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.కాలనీవాసులు సూర్ణగంటి అర్జున్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# నవతరం ఆధ్వర్యంలో స్విమ్మర్ యలమందరావుకుసన్మానం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

ఇటీవల కాలంలో జాతీయస్థాయి మరియు రెండు రాష్ట్రాల స్థాయి స్విమ్మింగ్ పోటీలలోతన ప్రతిభతో ఎన్నో బహుమతులు సాధించిన మధిర పట్టణానికి చెందిన, కొండూరు మలమందరావు ప్రతిభను గుర్తించిన నవతరం గ్రూపు సభ్యులు ఎర్రుపాలెం మండల కేంద్రంలో నవతరం ఆధ్వర్యంలో యలమందరావును ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ కార్యదర్శి మేకల రమేష్ నవతరం ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు గౌరవ సభ్యులు సక్కుర్తి ముత్యాల రావు వేల్పుల మెహెంతు బాబు ఏడుకొండలు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలేంటో కేటీఆర్ చెప్పాలి

మాజీ ఎంపీపీ రామనాథం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తాము కక్ష రాజకీయాలకు వ్యతిరేకమని మాజీ ఎంపీపీ రామనాథం హాట్ కామెంట్స్ చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రఘురాం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రతిపక్షంగా తన పాత్ర పోషించిందా..? అని ప్రశ్నించారు. ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టిందన్నారు. కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. నిరుద్యగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా..? అని నిలదీశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా..? అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా..? అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా..? అని ఆయన ప్రశ్నించారు. మీరు అధికారం కోల్పోయి నప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారని ఫైర్ అయ్యారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అని విమర్శించారు.స్కీములు పెరగాడానికే కులగణనకుల గణన విప్లవాత్మక నిర్ణయమని, దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రఘురాం ధీమా వ్యక్తం చేశారు. స్కీములు పెరగాడానికి కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు. కుల గణన చేశామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాటను చేసి చూపిస్తున్నామని అయన చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కుల గణన ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొనే ప్రశ్నలు తయారు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు,ఐ.ఎన్.టి.సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మాజీ ఎంపీటీసి రాములు,కౌన్సిలర్ వెంకటయ్య,సుంకరి బాలరాజు, శ్రీనివాసులు,సుశీల,ముత్యాలు,లాలు యాదవ్,మహేష్ యాదవ్, మైనారిటీ నాయకులు ఖదీర్,సాదిక్,అమీర్, కొండూరు శేఖర్,తిరుపతయ్య గౌడ్, రాములు యాదవ్,అమీర్,సేవాదళ్ తాలూకా అధ్యక్షుడు అంజి,పరమేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణ చారిటబుల్

## ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు ప్లేట్లు అందజేత

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



కడ్తాల్ కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రధానోపాధ్యాయులు అనిత ఉపాధ్యాయుల సమక్షంలో బాలికలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వారు మాత్రమే చదువుకుంటారని వారికి తమ ట్రస్ట్ ద్వారా సహాయం చేయడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థినిలు ఉన్నత స్థాయికి ఎదిగి రానున్న రోజుల్లో వారు కూడా బడుగు బలహీన వర్గాలకు ఏదో ఒక రకంగా సహాయం చేయాలని సూచించారు. అనంతరం సరదాగా విద్యార్థులతో కాసేపు వారి సాధకబాధకాలను పంచుకున్నారు. తమకు ఏ రకమైనటువంటి ఇబ్బందులు వచ్చిన తీర్చడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఉందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ లక్ష్మణాచారి పాండు రామచంద్రయ్య వెంకటేష్ శ్రీకాంత్ శ్రీను రాజు జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులు ఆకస్మిక తనిఖీ చేసిన మైనింగ్ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్మగూడెం మండలం ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజనులకే అవకాశం కల్పించడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జీఎం శంకర్రావు అన్నారు. బుధవారం నాడు తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సూచనల మేరకు దుమ్ముగూడెం మండలంలోని నందుల చలక, చర్ల మండలంలోని పెద్దపల్లి ఇసుక ర్యాంపులను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మైనింగ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో వారు మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, డీఎస్ ప్రభాకర్ రావు, జిఎం ఎల్లయ్య, టీఎస్ఎండిసి పీఎంఓ శంకర్ మరియు గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులందరు సర్వేలో పాల్గొనిసంహరించాలి

కార్మిక నాయకులు చింతల నాగరాజు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్మిక నాయకుడు చింతల నాగరాజు జీడిమెట్ల పారిశ్రామిక వాడలో తన ఆఫీసులో యూనియన్ అధ్యక్షులుగా ప్రాతినిథ్యం వహిస్తున్న అన్ని కంపెనీల జనరల్ సెక్రటరీలు మరి కొంతమంది మేనేజ్మెంట్ వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. మన తెలంగాణ ప్రభుత్వం కులగనన సర్వే చేస్తున్న సందర్భంగా కార్మికులందరూ సర్వేలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న మంచి పని కి అందరూ సహకరించాలని తెలియజేసారు. కార్మికులందరూ పూర్తి వివరాలు తెలియజేసి 6 గ్యారంటీలను పొందాలని నాగరాజు కార్మికులకు సూచించారు. కార్మికులు సర్వే కొచ్చిన సమయంలో కంపెనీ యాజమాన్యా లు పర్మిషన్స్ ఇచ్చి కార్మికులందరూ సర్వేలో పాల్గొనేలా కంపెనీ యాజమాన్యాలు చొరవ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మన ప్రభుత్వము కులగనన సర్వే చేయడం వలన రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలు మరియు వివిధ కులాల వాళ్ళు రిజర్వేషన్లు పొందవచ్చునని ఈ సర్వే వలన అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వము పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కంపెనీల జనరల్ సెక్రటరీలు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంట మందులు మంచివేనా?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఛాతీ,పొట్టలో మంటను చల్లార్చడం కోసం మందుల షాపుల్లో దొరికే యాంటాసిడ్లు కొని వాడేస్తూ ఉంటాం, నిజానికి ఈ అలవాటు వల్ల ఒరిగే ప్రయోజనం తాత్కాలికమే! యాంటాసిడ్లు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందించగలుగుతాయి తప్ప శాశ్వత పరిష్కారాన్ని అందించవు.ఎందుకంటే ఏ రకమైన యాంటాసిడ్ అయినా పొట్టలోని ఆమ్లాన్ని సమం చేయగలుగుతుందే తప్ప ఆమ్లం ఉత్పత్తిని తగ్గించలేదు. ఆమ్లం ఉత్పత్తి కారణంగా తలెత్తే అల్సర్ల నుంచి తక్షణ ఉపశమనం కోసం అరుదుగా యాంటా సిడ్లను వాడుకున్నా ఫర్వాలేదు. బ్యాక్టీరియా, కేన్సర్లు అల్సర్ కారకాలైతే యాంటాసిడ్లు వాడుతూపోతే సమస్య మరింత ముదిరి ప్రాణాలకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి తక్షణ ఉపశమనం కోసం యాంటాసిడ్లను వాడుతూ ఉండిపోకూడదు. అసిడిటీ లక్షణాలు అడపా దడపా అందరిలో ఏదో ఓ సంద ర్భంలో కనిపిస్తాయి. అయితే ఒకవేళ వారంలో నాలు గైదు రోజులు అల్సర్ లక్షణాలు కనిపించినా, పదే పదే యాంటాసిడ్ వాడాల్సిన అవసరం పడుతున్నా ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలి.యాంటాసిడ్లకు దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. మెగ్నీసియం హైడ్రాక్సైడ్, అల్యూమినియం హైడ్రాక్సైడ్ అనే రెండు రకాల యాంటాసిడ్లతో వేర్వేరు దుష్ప్రభా వాలు కనిపిస్తాయి. అల్యూమినియం హైడ్రాకైడ్ కలిగిన యాంటాసిడ్ వల్ల మలబద్ధకం,మెగ్నీసియం హైడ్రాక్సైడ్ కలిగిన యాంటాసిడ్ వల్ల వాంతులు, విరే చనాలు కలుగుతాయి. మనంతట మనం యాంటాసిడ్ లను ఎంపిక చేసుకుంటే ఈ దుష్ప్రభావాలను బలవం తంగా భరించాల్సి ఉంటుంది.అలాకాకుండా వైద్యుల పర్యవేక్షణలో వాడితే ఆ దుష్ప్రభావాలను వైద్యులు దృష్టికి తీసుకువెళ్లగలుగుతాం!

# ఘనంగాప్రారంభమైననేనునామధిరకార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మధిర పట్టణాన్ని అభివృద్ధి చేయటం కోసం కంకణం కట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్కఆదేశం మేరకు మధిర పట్టణం బంజారా కాలనీ నందు మధిర పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటం కోసం నేను నా మధిర కార్యక్రమాన్ని అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించడం జరిగింది మధిర పట్టణం బంజారా కాలనీ నందు పారిశుద్ధ్యం పై మహిళలకు అవగాహన కలిగించి వారికి తడి, పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేయడం జరిగింది. తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా డబ్బాలలో వేసి మున్సిపాలిటీ వాహనం వచ్చినప్పుడు వారికి అందజేయవలసిందిగా కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లతా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ మల్లాది వాసు మునుగోటి వెంకటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర ఆదిమూలం శ్రీనివాసరావు మరియు వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదు

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదని, ఎలాంటి సమస్యలు అయినా సామరస్య పూర్వకంగా చర్చల ద్వారానే పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు కొడంగల్ నియోజకవర్గంలో వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ సహా పలువురు అధికారులపై నిన్న జరిగిన భౌతిక దాడులపై ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు.అత్యంత వెనుకబడిన కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని,అందుకు ప్రజలు తమ సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే కోరారు.కొడంగల్ నియోజకవర్గంలో పరిశ్రమలను స్థాపించడం ద్వారా స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక సంస్థలను కొడంగల్ ప్రాంతానికి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో సంప్రదింపులు చర్చల ద్వారా అభివృద్ధి మార్గంలో పయనించే అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. కానీ భౌతిక దాడులు చేయడం ద్వారా నిబద్ధత కలిగిన అధికారులు ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నాలు చేయడం మంచిది కాదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు.అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని, తెలియజేశారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







బోనకల్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కని బోధనోపకరణాలను ఉపయోగించి తరగతులను బోధించారు. రంగురంగుల దుస్తుల్లో విద్యార్థులు చక్కగా ముస్తాబయి వచ్చి పాఠ్యాంశాలను బోధించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించింది. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ గోపీచంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నెహ్రూ జీవిత చరిత్రలోని ముఖ్య విషయాలను మరియు బాలల దినోత్సవ ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపిచంద్ ఉపాధ్యాయురాలు ఝాన్సీమేడం సీఎంఓ రాజశేఖర్ ఉపాధ్యాయులు నరసింహారావు శారద విజయలక్ష్మి నక్షత్ర మణి గంటెల ఝాన్సీ సురేష్ వెంకటేశ్వర్లు రామకృష్ణ నాగమణి శ్రీనివాస్ శ్రీదేవి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులతో కలిసి చిల్డ్రన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వెంకటాపురం మండల పరిధిలోని రాసిపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో.నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులతో కలిసి జయంతి వేడుకలో పాల్గొని,పిల్లలకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులు"తెల్లం వెంకటరావు"ఈ సందర్భంగా రాసిపెల్లిలోని పలువురు గ్రామస్థులు గ్రామంలోని పలు అభివృద్ధి-సంక్షేమ సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.అంగన్వాడీ బోధనా సిబ్బంది,సంబధిత అధికారులు, అంగన్వాడీ చిన్నారులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం లో పాల్గొన్న మండల నాయకులు..రమేష్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ఎర్రుపాలెం మండల పరిధిలో గల శ్రీ విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధాన%శీ% చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క బాలల దినోత్సవం రోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యను మించిన శక్తి లేదని గురువును మించిన దైవం లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుంపటి కన్నయ్య, మేదర నరేష్ గురుజాల నాగరాజు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## స్టేట్ లెవల్ కరాటే టోర్నమెంట్ లో. విజయబేరి మోగించిన. కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్ హోలియా:నవంబర్:14

10-11-2024.ఆదివారం. హైదరాబాద్. ఇంజమూరు. తో జరిగిన. షాటో ఖానా స్టేట్ లెవల్ కరాటే టోర్నమెంట్ లో. విజయాబేరి మోగించిన. కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు.. వీరు సాధించిన. విజయాలు. 7.డాల్డ్.మెడల్స్. 2.సిల్వర్. మెడల్స్. 1.కాపర్. మెడల్ సాధిందరు.వీరిని. కృష్ణవేణి స్కూల్. చైర్మన్. నిమ్మల లక్ష్మ రెడ్డి అభినధించారు వీరికి శిక్షణ ఇచ్చింది.కే సైదులు మాస్టర్.బ్లాక్ బెల్ట్ 2.వ డాన్. కరాటే అనేది నేటి సమాజంలో చాలా ముఖ్యం అని. ఆత్మరక్షణ విద్య చాలా అవసరం. అన్నారు

## త్రివేణి హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక సూర్యాపేట :



భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో గల త్రివేణి హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు స్వయంగా నిర్వహించిన 18 రకాల ఎంటర్టైన్మెంట్ ఈవెంట్స్, గేమ్స్, ఫుడ్ కోర్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వందలాది మంది చిన్నారులు ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.అంతకు ముందు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా త్రివేణి హైస్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ పి.హరి మాట్లాడుతూ చిన్నారులను ఎంతో ప్రేమించే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు.దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని అన్నారు.చిన్నారుల కలల సాకారానికి మన వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు.చిన్నారుల ఇష్టాలను గుర్తించి వారు ఎదిగేందుకు తోడ్పాటును అందించాలన్నారు. తమ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా కేయం ప్రతాప్ గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మేనేజ్మెంట్ నిర్వహించిన బాలల దినోత్సవం వేడుకలకు వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం ప్రతాప్ గౌడ్ విచ్చేసి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు మన భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. బాల బాలికలు అంటే నెహ్రూ కు అమితమైన ప్రేమ అప్యాయతలు ఉండేవి కనుక ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఉపాధ్యాయురాళ్లు, పాఠశాల విద్యార్థులు, స్కూల్ మేనేజ్మెంట్ , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్ బుక్స్ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/నవంబర్ 14:-



చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో భారత ప్రథమ ప్రధాని దివంగత జవహర్లాల్ నెహ్రూ జన్మదిన, ప్రపంచ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీకాంత్ విద్యార్థులకు పెన్ను నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు తీపి పానీయాలు పిల్లలకు పంచి పెట్టడం జరిగింది. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని, వారు పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని, అలాగే పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులు గర్వపడేలా ఎదగాలని తెలియజేశారు. పాఠశాల కృషి చేయడం కోసం ప్రధాన పాత్ర పోషిస్థానాన్ని చెప్పడం జరిగింది.ఉపాధ్యాయులు కరుణాకర్ విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, కృష్ణ, అటెండర్ శ్రీనివాసులు,అంగన్వాడి టీచర్ వేణమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది సాయిలు, సరళ, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ లింగోజిగూడెం లో బాలల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్ లింగోజిగూడెం లో బాలల దినోత్సవం అంగ రంగ వైభోగంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఈ గురువారం ముఖ్యఅతిథిగా హాజరై చిత్ర లేఖన ప్రదర్శన రిబ్బన్ కటింగ్ చేసి చిత్రలేఖ ప్రదర్శన ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చిత్రకారుడు కావడం వలన విద్యార్థుల్లో ఉండే నిఘూడ శక్తిని వెలికి తీసి పిల్లలందరిచే చిత్రాలు గీయించిపిల్లల యొక్క ప్రతిభాపాటవాలను వెలికి తీసి మండల విద్యాదికారి యొక్క మనసును దోచుకున్నారు.ప్రతి చిత్రాన్ని తిలకించి విద్యార్థుల యొక్క ప్రతిభ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఇలాంటి విద్యార్థులను తయారు చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బందినీ అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి ప్రతిరోజు రెగ్యులర్గా స్కూలుకు హాజరై మీ యొక్క పాస్ పర్సంటేజ్ ని చూపించాలని కోరారు.కార్తీకమాసంలో నెహ్రూ పుట్టినరోజు కావున నేటి నుంచి మీరు చదవటం ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ గురువ రావు జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాధవ రెడ్డి అరుణ పురుషోత్తమరావు విజయలక్ష్మి అనిల్ కుమార్ రెడ్డి దేవేందర్ బ్రహ్మాచారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలను పట్టించుకోని ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండలం గోవిందపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు ఈ ప్రభుత్వ ఏర్పాటు అప్పటినుండి ఇంతవరకు ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం 57 సంవత్సరాలు వారికి పింఛను ఇచ్చారు ఈ ప్రభుత్వం ఇంతవరకు మరల కొత్త పెన్షన్ లేదు గతంలో 2000 రూపాయలు పెన్షన్ ఇస్తుంటే ?2000 కాదు 4000 ఇస్తామని చెప్పి ఇంతవరకు 4000 లేదు కొత్త పెన్షన్లు ఇక లేవు రేషన్ కార్డులు లేవు స్థలం ఉండి ఇల్లు కట్టిస్తామన్నారు ఇంతవరకు అది లేదు 500 కే గ్యాస్ ఉన్నారు ఇంతవరకు అది కూడా లేదు పాత పద్ధతిలోనే నడుస్తుంది 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి అవి లేవు వికలాంగులకు కొత్త ఫింక్షన్లో లేవు భర్తల చనిపోయి స్త్రీలు ఉన్నవారికి సంవత్సరాలు గడిచిన వారికి పెన్షన్లు రావడం లేదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి భూములు ఉండి పట్టా పాస్ పుస్తకాలు లేక చాలా ఆవేదన పడుతున్నారు గత ప్రభుత్వము సదా బైనాము పెట్టి అవి అలాగే కోట్లకేశారు మరి ఈ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం షాద్ ముషీద్ కళ్యాణ్ లక్ష్మి ఒక లక్ష 116 రూపాయలు ఆ ప్రభుత్వ ఇస్తే మేము అధికారంలోకి వస్తే ఒక లక్ష 116 కాదు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ బంగారం లేకపోయే మరి ఆ బంగారం ఎటు పోయినది గత ప్రభుత్వంలో దళిత బంధువు అని 10 లక్షలు ఇస్తుంటే ఈ ప్రభుత్వం కాదు 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయ హస్తం కింద ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏ దళితుల్ని ఆదుకున్న వీటి అన్నిటిని అమలు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోరుకుంటున్నాం.

## శ్రీవిద్యపాఠశాలలోఘనంగాబాలలదినోత్సవం.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు.

సంస్కృతికి అద్దం పట్టేలా బోనాలు,, పోతరాజుల విన్యాసాలు.

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట)



చాచా నెహ్రూ గారికి రోజా ఇష్టం పిల్లలందరికీ చాచా ఇష్టం కావున జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకుంటామని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా అన్నారు... గురువారం నాడు ఆయన జయంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట లోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు... పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికపై విద్యార్థిని విద్యార్థులు , వెస్టన్,, ఫోక్ సాంగ్స్,, మాస్ సాంగ్స్,, హిప్పప్ సాంగ్స్ పై చిన్నారులు చేసిన డ్యాన్సులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణలో బోనాలకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో విద్యార్థులు బోనాలు పోతరాజుల విన్యాసాలు అమ్మవార్ల వేషధారణతో , శివసతుల శిగాలు ఊగుతూ ఉన్న డాన్స్ చూసి పేరెంట్స్ చూసి విద్యార్థులను అభినందించారు... అనంతరం విద్యార్థుల అభ్యున్నతి కోసం తల్లిదండ్రులు ఇంటి వద్ద ఏలా కృషి చేయా లో ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు... ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నిట్టలాక్ష్మప్ప . సుమన్.... ఉపాధ్యాయులు వసుంధర . ఇందిరా .కృష్ణ. అనురాధ. దుర్గా ..ప్రియాంక.. వనజ. దుర్గేశ్వరి.. పల్లవి. వసంత. షీలా.. సుజాత. స్రవంతి. రేణుక. ..శ్వేత.. సునీత ..నిర్మల విజయ .వసంత. విలాస్ జ్యోతిరాజ్... రవి..శ్వేత. తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేర రహిత సమాజనిర్మాణంలో సిసికెమెరాలపాత్ర కీలకం.

## మెదక్ జిల్లాను సురక్షిత జిల్లాగా మారుద్దాం.

## మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)





గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలిలి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలి, ప్రతి పోలీస్ అధికారి తమ విదుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి,న్యాయ స్థానాలలో, కేసులలో ఉన్న నిందితులకు తప్పకుండా శిక్షలు పడేందుకు కృషి చేయాలి, తద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుంది,నాన్ బేయిలబుల్ వారెంట్ త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలి,ప్రజల సేఫ్టీ సెక్యూరిటీ చాలా ముఖ్యం,పెండింగ్ కేసులపై నెల వారి సమీక్ష సమావేశం, ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు జిల్లా సిబ్బందితో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేసులు పెండింగ్ లో ఉండుటకు గల ముఖ్య కారణాలను ప్రస్తుతము అట్టి కేసుల యొక్క పరిస్థితులను తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ %ఖీూా% రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి ప్రతి అధికారి ఛాలెంజ్ గా తీసుకొని కేసులు చేదించాలని సూచించారు, ముఖ్యంగా జిల్లాలోని అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ నేను సైతం ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, మరియు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు చేధించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అందువల్ల సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు,అలాగే పోక్సో కేసులలో, ఎస్.సి., ఎస్.టి. కేసులల్లో పూర్తి సాక్ష్యాలతో దర్యాప్తును చేసి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా చూడాలని, చట్టముపై సమాజములో అవగాహన కల్పించాలని, ప్రతి యూనిట్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, ప్రత్యేక ప్రణాళికతో పెండింగ్ కేసులను తగ్గించాలని బ్ల్యూ కోల్ట్స్, పెట్రో మొబైల్ అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం చాలా ముఖ్యం అని అన్నారు. రిసెప్షన్, ఎస్.హెచ్.ఒ, కమ్యూనిటి పోలిసింగ్ ఇలా పోలీసు స్టేషన్ కి సంబందించిన అన్ని విభాగాల ఫంక్షనల్ వర్టికల్స్ గురించి వారి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకొని స్టేషన్లోని వివిధ వర్టికల్స్ లో సిబ్బంది పోటీతత్వంతో పనిచేసి మెరుగైన అభివృద్ధి సాధించాలని తెలిపారు. నేర విచారణ అధికారి కేసులలో శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు. అలాగే సమన్స్, వారంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలని, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాపర్ గా ఎంక్వైరీ చేసి, ఎంక్వైరీ రిపోర్టును ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్నిస్థాయిల అధికారుల పని చేయాలన్నారు,అలాగే వివిద కేసుల చెదనలో మంచి ప్రతిభ కనపరచి నెరస్థులను పట్టుకున్న సిబ్బందిని ఏ సందర్భంగా జిల్లా ఎస్.పి.శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు అభినందించి రివార్డ్ లతో సత్కరించడం జరిగినది. ఇక ముందు కూడా ఇలానే పని చేసి జిల్లా కి మంచి పేరు తేవాలని అన్నారు,అధికారులు సిబ్బంది వివరాలురామాయంపేట సిఐ శ్రీ. వెంకటరాజా గౌడ్,శంకరంపేట ఎస్.ఐ, నారాయణ తూప్రాన్ సిఐ శ్రీ.రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్.ఐ శ్రీ.సుభాష్ గౌడ్,నర్సాపూర్ సిఐ శ్రీ.జాన్ రెడ్డి,నర్సాపూర్ ఎస్.ఐ శ్రీ.లింగం,కానిస్టేబుళ్లు,పి.ముకుందం, కె.శ్రీనివాస్ రాథోడ్ , పి.ప్రసాద్ గౌడ్, మనోహరాబాద్ %ూా%, బి.నర్సిములు, జి.రాజు, సత్యం నాయుడు తూప్రాన్ %ూా%, భాస్కర్ చేగుంట పి.ఎస్, ఉపేందర్, శ్రీకాంత్ , నర్సాపూర్ పిఎస్, రాజశేఖర్ శంకరంపేట పిఎస్, ప్రశాంత్ %ూా% వెల్దుర్తి,ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ గారు, తూప్రాన్ డి.ఎస్.పి. శ్రీ. వెంకట రెడ్డి, మెదక్ డి.ఎస్.పి శ్రీ.ప్రసన్న కుమార్ , సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీ. సుభాష్ చంద్ర బోస్ , ఎస్బీ సిఐ శ్రీ. సందీప్ రెడ్డి , డి.సి.ఆర్.బి. సి.ఐ శ్రీ.మధుసూదన్ గౌడ్ గారు, జిల్లా సి.ఐ.లు, యెస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## టైం స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 14



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా లో ని టైం స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గా ఉన్నత అధికారులు గా రాజకీయ అధికారులు గా పాల్గొని తమ విధులని నిర్వహించి కార్యక్రమం ను విజయవంతం చేసారు.విద్యార్థిని విద్యార్థులు ను వివిధ హొదాలలో పని చేసిన వారిని పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి,డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లి తండ్రులు పాల్గొన్నారు

## ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన రాయల

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం





పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పర్యటించారు..మొదట నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరేపల్లి రవి-మాధవి కుమార్తె ఓణీల అలంకరణ, కుమారుని పంచెకట్టు వేడుకలలో పాల్గొని చిన్నారి, చిరంజీవిని ఆశీర్వదించారు. అనంతరం నేలకొండపల్లి పట్టణంలో నిమ్మగడ్డ నగేశ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాల పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్తీక పౌర్ణమి కి ఎద్దుల పోటీలను రాజేశ్వరపురం గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.పల్లె వాతావరణం లో పోటీలు నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూర నాగరాజు పాలేరు బి బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ ఈవూరి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్ కుమ్మరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ సిఐ రంగా కృష్ణకు రివార్డ్ అందజేసిన మెదక్ ఎస్పీ.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 14:

మెదక్ జిల్లాలోని తూప్రాన్ మరియు మనోహరాబాద్ మండలాల్లో 10 కిలోల గంజాయి కేసులు చేదించిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, మనోహరబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, ఐడి పార్టీ స్టాఫ్ నర్సింలు, సత్యం ముకుందం, శ్రీనివాస రాథోడ్, ప్రశాంత్ రాజులకు గంజాయి కేసు చేదించినందుకుగాను రివార్డు అందజేసిన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.

## బీసీ కుటుంబ సర్వే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నల్లగొండ నవంబర్: 14

బీసీ కుటుంబ సర్వే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి ఎలాంటి అపోహలు కానీ అనుమానాలు కానీ పడవద్దు ఆఫీసర్లు వచ్చినప్పుడు మన కులం గురించి అపోహలు కానీ అనుమానాలు కానీ పడవద్దు ఆఫీసర్లు వచ్చినప్పుడు మన కులం గురించిగర్వంగా చెప్పాలి బీసీ కులగనలకు సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదు ఇప్పుడు గనక మనం కులం పేరు గర్వంగా చెప్పుకో లేకపోతే ఎప్పటికీ మన వెనుకబడిన కులాల వారీగా ఉండాల్సి వస్తుంది

## ట్రినిటీ హై స్కూల్లో బాలల దినోత్సవం



ప్రజా కొంతక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా చేశారు.స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల మరియు చైర్మన్ కే వి బి కృష్ణారావు పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవం జరుపుకున్నారు .ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థి విద్యార్థులు తమ చిన్నతనం నుండే దేశభక్తి పెంపొందించుకోవాలని మరియు దేశం తనకేం చేసిందని కాకుండా మనం దేశానికి ఏం చేశామని అనుకోవాలని అన్నారు. పిల్లలకు దేశభక్తిపై వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణనకు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలి



తెలంగాణ యువజ న కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిు యడవెల్లి వల్లభ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్:14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమానూరు మండలం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సహకరించాలి.ఈ సర్వేలో ప్రతి కుటుంబ ఆర్థిక పరిస్థితులు విద్యా పరిస్థితులు ప్రభుత్వాన్ని కి అవగాహన అవుతాయి. ఇంకా లబ్ధిదారులకు ఏం చేయాలి అనే ఆలోచన కలుగుతుంది. ఇంటి యజమాని పూర్తిస్థాయిలో సమాచారం ఇచ్చి. సర్వే అధికారులకు సహకరించాలి. సరైన సమాచారాన్ని సర్వేలో పొందుపరిచినట్లయితే లబ్ధిదారులకు చేరవలసిన సంక్షేమం సులభతరం అవుతుంది అని తెలంగాణ యువజ న కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి అన్నారు.

# ఘనంగా అఖిలభారత సహకార దినోత్సవం

ప్రజా గొంతు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం . 71 వ అఖిల భారత సహకార దినోత్సవం సందర్భంగా సంఘ కార్యాలయ ఆవరణంలో సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సహకార పతాకావిష్కరణ గావించారు సంఘ సభ్యులకు రైతు సోదరులకు సహకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .భారత దేశ అభివృద్ధికి సహకార సంఘాలు అనేక విధాలుగా తోడ్పడుతాయని తెలిపారు సహకార సంఘాలు గ్రామీణ స్థాయిలో ఉంది రైతులకు అవసరమ యే నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు అందిస్తున్నాయని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తూ వాటిని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదం పడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ మల్లయ్య సిబ్బంది వై రమేష్ ఏం బాలరాజు వి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేశం మరువని దార్శనికుడు జవహర్ లాల్ నెహ్రూ

ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాది వేసిన దేశం మరువని దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్ అన్నారు.పండిత్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి కలిగిన భారత దేశ తొలి ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లో మహోజ్వల ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి ఆధునిక భారతం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారని కొనియాడారు.నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రు అని సంబోధిస్తారని ఆ మహానేత జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆ మహనీయుడు నెహ్రూ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన రంగాలను ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో తెలియజేయడానికి నెహ్రు జయంతి నుంచి 26 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ శాంతాబాయి,నాయకులు రఫీ, మహేష్,సోహెర్,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరును అభివృద్ధిలో ముందుంచుతమ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రూ.18 కోట్లతో వై జంక్షన్ నుంచి వినాయక స్టీల్ వరకు బీటీ రోడ్డు

32.కోట్లతో కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుంచి కుమ్మరిగూడ జంక్షన్ వరకు బీటీ రోడ్డు

పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు, నవంబర్ 14 (ప్రజా గొంతుక ) %-% పెండింగ్ పనులను పూర్తి చేసి కొత్తూరు మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుంచుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. గురువారం ఆయన రెండు ప్రధాన రోడ్ల పనులను ప్రారంభించారు.మొదట, హెచ్ఆర్డిసి నిధులు రూ.18 కోట్లతో 1.5 కిలోమీటర్ల వై జంక్షన్ నుంచి వినాయక స్టీల్ పరిశ్రమ వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం, రూ.32 కోట్లతో 2.6 కిలోమీటర్ల రైల్వే క్రాసింగ్ నుంచి కుమ్మరిగూడ జంక్షన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, “పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులన్నింటిని త్వరగా పూర్తి చేసి, మున్సిపాలిటీ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు వీరమోని హేమ, మాధవి గోపాల్ గౌడ్, సోమ్లా నాయక్, కమ్మరి జయమ్మ, జనార్ధన చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు అనేక ప్రముఖులంతా పాల్గొన్నారు.

# బిజెపి సంస్థాగత ఎన్నికలకు సిద్ధం కండి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి

ప్రజా గొంతుక /షాద్ నగర్



భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వ్ కార్యక్రమం భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో, మండల సభ్యత్వ ముఖ్యుడైన చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన మండల క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, మాట్లాడుతూ, “బిజెపి సభ్యత్వ నమోదు పూర్తవుతున్న సందర్భంగా, గ్రామాల్లో బూత్ కమిటీలను నిర్మించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కఠినంగా పనిచేయాలి” అని అన్నారు. “భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదిగింది, నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ప్రపంచ దేశాలకు భారత్ దిక్సూచిగా మారుతున్నది” అని అన్నారు.భూపాలచారి క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునేవారు త్వరగా సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, బలవంత రెడ్డి, ఈసరి సత్యనారాయణ, పసుపుల ప్రశాంత్, సత్యనారాయణ రెడ్డి, బోయ అశోక్ శ్రీనివాస్, యాదయ్య, మల్లేష్, సురేష్, రవి, గోపాల్, సత్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన మెదక్ జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్.

గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమంపై,విద్యార్థినిలకు అవగాహన.ధ్యాన్ చంద్ చౌరస్తాలితెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాల ను సందర్శించి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)





జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని ప్రారంభించేలా పగడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలని విద్యాధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు,గురువారం తెలంగాణ గురుకుల బాలికల కళాశాల మరియు పాఠశాలలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల కళాశాలలో 9వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రంలోని దూరం- స్థానభ్రంశం, వడి - వేగం అనే అంశంపై ఉపాధ్యాయుడిగా మారి వారికి అర్థమయ్యే రీతిలో బాలికలకు బోధించారు. అనంతరం ప్రశ్నలతో వారి సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులలో బట్టి విధానాన్ని పక్కనపెట్టి మన శాస్త్రవేత్తలు కనుగొన్న చక్కటి సూత్రాలతో అర్థం చేసుకొని సులభతరంగా విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చు అని చెప్పారు. త్వరలో జిల్లాలో ఉన్న సైన్స్ గణిత ఉపాధ్యాయులకు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని వీరి శిక్షణ పొందిన అనంతరం అన్ని ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లయితే విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచి భవిష్యత్తుకు పునాదులుగా వేసిన వాళ్లమవుతామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం అగస్త్య ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న సైన్స్ మేళాను సందర్శించి నిర్వాహకులను అభినందించారు,ఈ సైన్స్ మేళాలో విద్యార్థులు స్వయంగా సరికొత్త ప్రయోగం తయారు చేసే విధంగా వారిని ప్రోత్సహించే దిశగా వారికి అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.విద్యార్థుల్లో విజ్ఞానాన్ని సృజనాత్మకతను, జిజ్ఞాసను పెంపొందించేలా ఈ సైన్స్ ప్రదర్శనలు ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ నీలకంఠం రిసోర్స్ పర్సన్ ప్రభు స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ తారా సింగ్ సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సచివాలయ సంఘం (టీజిఎస్ఏ) కి త్వరలో ఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-






ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సచివాలయ సంఘం (ఏపీఎస్ఏ) గుర్తింపు పొందిన సంఘంగా సచివాలయ ఉద్యోగుల సంక్షేమం కొరకు పని చేస్తూ ఉండేదని శ్రీనివాస్ రెడ్డి,జే. ప్రేమ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సచివాలయ సంఘం (ఏపీఎస్ఏ) ఈ సంఘానికి 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చివరి సారిగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ విభాగమైన తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ (టిఎస్ఎస్ ఎ) కి 2016లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండేది.కానీ గత పది సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించలేదన్నారు.గత పది సంవత్సరాల నుండి తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ (టిఎస్ఎ) పేరుతో ఒక నిరంకుశ సంఘం ఏర్పడి, ఎన్నికలు జరపకుండా ఉద్యోగులను వేధిస్తూ ఉద్యోగుల హక్కులను కాల రాయడం జరిగింది.ఈ నేపథ్యంలో ఏపీఎస్ఏ యొక్క తెలంగాణ విభాగమైన తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ (టిఎస్ఎస్ ఎ) లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టిఎస్ఎస్ఎ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విలీనంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ (టీజీఎస్ఎ)గా కొనసాగాలని గురువారం జరిగిన ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తయిన నమోదు తర్వాత ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ (టీజీఎస్ఎ)కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని వారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్ కుమార్,నాగరాజు,నర్సింగ్ రావు, స్వామి,పద్మావతి,శ్రీదేవి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నవంబర్ 14 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలో 2024-25 సంవత్సరంనకు డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ స్పోర్ట్స్ లో భాగంగా ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు సింగరేణి కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ 14.11.2024 మరియు 15.11.2024 న నిర్వహించడంలో భాగంగా ఈరోజు కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు యూనియన్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్ మరియు ఆర్గనైజర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసినారు.జిఎం మాట్లాడుతూ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంలో దోహదం చేస్తాయని తెలియజేశారు. క్రీడలో పాల్గొనేవారు స్నేహపూర్వక పాల్గొని క్రీడలను ఆడాలని ఆటను ఆస్వాదించవలసిందిగా తెలియజేశారు. అలాగే క్రీడలలో ఎంతోమంది పాల్గొంటారు కానీ కళలను ప్రదర్శించేవారు చాలా తక్కువ మంది ఉంటారని కళలతో (కల్చరల్) ఎంతోమందికి మానసిక ఉల్లాసాన్ని, ఆహ్లాదాన్ని కలిగించడంతో పాటుగా చైతన్యపరచవచ్చని స్వాతంత్రం రావడం కొరకు మన పూర్వీకులు ఎంతోమంది జానపదాలు మరియు సంస్కృతిక కార్యక్రమాలచే ఎంతోమందిని ఉత్తేజపరిచి చైతన్యవంతులుగా తీర్చి స్వాతంత్రం సాధించడంలో పాలు భాగస్తులు చేశారని తెలియజేశారు.కంపెనీ మనకు ఇచ్చిన ఈ అవకాశాలను సద్వినియోగపరుచు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఎస్ఓటు జి ఎం జి.వి.కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేంద్ర బాబు, హానర్బుల్ సెక్రెటరీ ఎం.శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ మేనేజర్ టి శ్రీనివాస్, జడ్జెస్ ఎన్.సి.హెచ్ ఆచార్య, ఉషా మాధవి, శాంతి శ్రీ, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జే.రాంబాబు, స్పోర్ట్స్ సూపర్వైజర్ పాస్ నైట్, జనరల్ కెప్టెన్ కె.నాగమోహన్, స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్, అలాగే ఇతర ఏరియా స్పోర్ట్స్ సూపర్వైజర్స్, ఇతర కళాకారులు పాల్గొన్నారు.

## టీజీఆర్ఎస్ గర్ల్స్ స్కూల్లో బాలల దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని టీజీ ఆర్ఎస్ అండ్ జెసి గర్ల్స్ చౌటుప్పల్ పాఠశాల యందు బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికీ వివిధ రకాల ఉపన్యాస పాటల మ్యూజికల్ చైర్ కీడులకు సంబంధించిన పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కి సరోజమ్మ మరియు సిబ్బంది పుస్తకంగా బహుమతులు ఇవ్వడం జరిగింది విద్యార్థులు అదృష్టం మేరకు ఉపాధ్యాయులందరూ ర్యాంపు వాక్ మరియు దాండియా ఆడడం జరిగింది విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

## చిన్న కొండూరు ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల దినోత్సవం సందర్భంగా సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. అలాగే పిటిఎం సమావేశం విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రాఫ్ట్ మేల నిర్వహించారు. తల్లిదండ్రులు పాఠశాల పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్వపరి పాలన దినోత్సవం సందర్భంగా డీఈవో గా వల్లూరి సాత్విక్ జెడ్పి చైర్ పర్సన్ గా చౌదరి మెట్టు చందన కలెక్టర్ గా యాట దీక్షిత వ్యవహరించారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కె యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు ఎదగాలని దీనిపై పట్టుదల శ్రమ సాధన అవసరమని తెలిపారు. బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఇట్టి కార్యక్రమంలో సభ్యులు శ్రీమతి వల్లూరి సువర్ణ జ్యోతి మరియు ఉపాధ్యాయులు రాములు కుమారస్వామి శైలజ కవిత జానకమ్మ సుగుణబాయి సత్తయ్య జగన్ జమీలబేగం రాజు పాఠశాల సిబ్బంది తతలు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
నల్లగొండ: నవంబర్:14

నల్లగొండ జిల్లా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఘనంగా నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దుబ్బ రూప మరియు కాంగ్రెస్ డిస్టిక్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కందిమల్ల నాగమణి రెడ్డి పాల్గొన్నారు

## జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వి. రామచందర్ ను కలిసిన

బీజేపీ రాష్ట్ర నాయకులు "యెంకనోళ్ల వెంకటేష్"
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఎస్సీ సమస్యలపై సమీక్ష సమావేశం
ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ను గురువారం జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వి. రామచందర్, సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యెంకనోళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలోని ఎస్సీ సమస్యలపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వి. రామచందర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో కలిసి సాయంత్రం వరకు సమీక్షా నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లీ ప్రతాప్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పుషోత్తం, ఎస్సీ మోర్చ రాష్ట్ర కోశాధికారి బచ్చిగల్ల రమేష్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కుంటి భాస్కర్, షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ఎస్సీ మోర్చ నాయకులు విట్యాల నరసింహ, కార్యదర్శులు శివశంకర్, మైసగల్ల రాజు, మండల అధ్యక్షులు సంగెం శ్రీకాంత్, నవీన్ మాల, షాద్ నగర్ మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి కార్యక్రమం



జయంతి వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ప్రజా గొంతుక /షాద్ నగర్

భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు గురువారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. స్వాతంత్ర్య అనంతరం భారతదేశం అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టి దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జ్ఞాపకార్థం జరిగే ఈ వేడుకలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, బస్వం అప్ప, దంగు శ్రీనివాస్ యాదవ్, యాదగిరి యాదవ్, మురళీ మోహన్ (అప్పి), ఇబ్రహీం, మాధవులు, జంగారి రవి, నరసప్ప గూడ కృష్ణ, సీతారాములు, సత్తయ్య, ఖదీర్, జగదీష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ వెలిజర్ల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుంది.
ప్రజా గొంతుక /షాద్ నగర్

వెలిజర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దబడుతుందని" అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు తమ సిగ్గు తొలగించి, స్వేచ్ఛగా మాట్లాడే తత్వాన్ని చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు వినూత్న వేషధారణలో పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ తమ ప్రతిభను వెలికి తీయడంలో స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో సహకారంగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, తల్లితండ్రులు తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం ద్వారా, వారు చేసే చిలిపి చేష్టలు ఉపాధ్యాయులకు ఎంత కష్టంగా ఉంటాయో అర్థం చేసుకున్నట్లు చెప్పారు. వేషధారణలో ప్రిన్సిపాల్గా చరణ్, డీఈవోగా ఎం. అభిరామ్, ఎం.ఇ.ఓగా నాగేశ్వరి, కలెక్టర్గా నందిని, ఆర్.జె.డి.గా పవన్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్గా తరుణ్, విద్యాశాఖ మంత్రి శ్రావణి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుఖేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జయ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ నందు గల జయ స్కూల్ నందు భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదినం బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. తెలంగాణ తల్లి, దుర్గాదేవి, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, శివాజి, అల్లూరి సీతారామరాజు వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల యందు ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశభక్తిని చాటేవిధంగా చిన్నారుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు అలరించే విధంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జల్లా పద్మ, బింగి జ్యోతి లు, పాఠశాల సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చౌటుప్పల్ లోని శ్రీ గాయత్రి హై స్కూల్ లో బాలల దినోత్సవం అంగరంగ వైభవం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల కలెక్టర్ డీఈవో ఎంఈఓ వంటి పాత్రల ను పోషించి పాఠశాలలను పర్యవేక్షించారు. అనంతరం చాచా నెహ్రూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గాయత్రి విద్యార్థుల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాయత్రి విద్యార్థుల కరస్పాండెంట్ భీమిడి సుభాషి రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా మారి దేశ భవిష్యత్తుకు పునాదిగా మారుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చెన్నగాని ఆంజనేయులు శ్రీ గాయత్రి హై స్కూల్ ప్రిన్సిపాల్ కోడెల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మధర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ

### సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్






ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మధర్ ఎడ్యుకేషన్%a%రూరల్ డెవలప్ మెంట్ సొసైట్ వ్యవస్థాపకులు బొజ్జ సంధ్యారెడ్డి ఆధ్వర్యంలోటీచర్స్%a% కమిటీ మెంబర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తిగా ఎదిగేందుకు తీసుకున్నటువంటి కుట్టు మిషన్ ట్రైనింగ్ నీ అభినందించాల్సిన విషయం అని అన్నారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారు కుటుంబాన్ని పోషించేందుకు స్వశక్తితో కష్టపడేందుకు చాలా మంచి అవకాశం అని అన్నారు.

## చిన్నారి శాన్వి కి ఓపెన్ ఐస్ సొసైటీ చేయూత



హుజూర్ నగర్ నవంబర్ 14 ప్రజా గొంతుక

హుజూర్ నగర్ మండలం లక్కవరం గ్రామానికి చెందిన బడిశా వీరయ్య – మౌనిక దంపతుల చిన్న కూతురు శాన్వి వయసు 22 నెలలు పనిమోనియా అనే వ్యాధి వచ్చి ఆర్గానిక్ దెబ్బతిన్నవి . వీటికి ఖర్చు 40 లక్షల దాకా అవుతుంది. కానీ అంత డబ్బులు పెట్టుకునే ఆర్థిక స్తోమతలో లేను అంటూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నా విషయం తెలుసుకొని ఈరోజు ఓపెన్ ఐస్ సొ సైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 5వేల రూపాయలను రెయిన్బో హాస్పిటల్, బంజారాహిల్స్ నందు చికిత్స పొందుతున్న పాప తల్లి తండ్రులకు సంస్థ సభ్యులు రాము, ప్రశాంత్ లు అందించడం జరిగింది.

# రుసుంపల్లి గ్రామంలో ఆరవ రోజుసర్వేచేసిన ఎన్యుమరేటర్లు



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 14

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రుసుంపల్లి గ్రామంలో ఆరవ రోజు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే చేయడం జరిగింది. గ్రామంలోని ప్రజల ఇండ్ల దగ్గరకు ఎన్యుమరేటర్లు వెళ్లి గ్రామ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని రకాల సమాచారం రాసుకుంటున్నారు.సర్వేలో ఎన్యుమరేటర్ పగిడ్యాల్ బోరు కృష్ణయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కలివేరిగ వెంకటయ్య గౌడ్ వడ్డె వెంకటయ్య, కలివేరిగ రవి గౌడ్, పాల్గొన్నారు.

# సర్వే వివరాలు సమగ్రంగా పొందుపరచాలి డిప్యూటీ తాసిల్దార్ పరీదుద్దీన్



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలో నిర్వహిస్తున్న కులగనన సర్వేను డిప్యూటీ తాసిల్దార్ ఫహిరుద్దీన్ గురువారం పరిశీలించారు మండలంలోని కొప్పోలు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎనిమరేటర్లకు సూచించారు తమ ఇంటికి వచ్చే అధికారులకు ప్రజలు తమ సమగ్రమైన వివరాలను తెలిపి సర్వేకు సహకరించాలని కోరారు

# తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 14

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామంలో చందనాల బుచ్చిబాబు తండ్రి చందనాల సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుచ్చిబాబుతో చదువుకున్న పదవ తరగతి 2000-2001 బ్యాచ్ మిత్రులు అతని కుటుంబానికి అందరూ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట కిషన్, గోరంట్ల శ్రావణ్,కార్తీక్,బుచ్చిబాబు, రాజు,రంగుమోహన్,బాసాని రమేష్,సునీల్,రాజేందర్,పులి చేరు నరేందర్,తిరుపతి పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

కళ్ళ కపటం ఎరుగని పసిపిల్లలు
ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) నవంబర్ 14/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )బాలలే రేపటి పౌరులు అని, వారు తమ కలలకు అనుగుణంగా ఎదిగే అవకాశం వాతావరణం కల్పించడం పెద్దల కర్తవ్యం" అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ నగర్ కొత్తగూడెం 12వ వార్డు మునిసిపాలిటీ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో చిన్నారులు ఆట పాటలతో అలరించారు. ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాసిత్ మాట్లాడుతూ కేవలం సంవత్సరానికి ఒకరోజు కాకుండా కనీసం ప్రతి నెలా తల్లి తండ్రులు స్కూల్ నిర్వాహకులు పిల్లల అభిరుచులకు అనుగుణంగా ఆనందం గా గడిపే అవకాశం కల్పించాలని కోరారు. ఈనాడు సెల్ ఫోన్ లలో లీనమై ఆటపాటలు లేకుండా మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది అని అన్నారు పిల్లల్లో ఉన్న నైపుణ్యం వెలికి తీసి నెహ్రూ, గాంధీ, సుభాష్ చంద్రబోస్, అబ్దుల్ కలాం, పూలే మదర్ థెరిసా లాంటి మహనీయులను తయారు చేయవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యపకురాలు పర్వీన్ సుల్తానా, టిచర్స్ నీలా, ప్రసన్న, నుసరత్, శిరీషా, సరస్వతి, సల్మా, లతీఫా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు-2024

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) నవంబర్ 14 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ సింగరేణి కార్పొరేట్ క్వాలిటి డిపార్ట్మెంట్ కార్యాలయం నందు 2024 నవంబర్ 14 గురువారం ఉదయం 09.30 గంటలకు బొగ్గు నాణ్యతా వారోత్సవాలు ను డైరక్టర్ (ఈ%ఢ%ఎం) %ఢ% ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించారు. ఈ యొక్క బొగ్గు నాణ్యతా వారోత్సవాలు తేదీ 14.11.2024 నుండి 20.11.2024 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లు మరియు ఎస్టిపిపి ధర్మల్ ప్లాంట్ నందు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డైరక్టర్ (ఈ%ఢ%ఎం) %ఢ% ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. జిఎం(క్వాలిటి) ఏ.రవికుమార్ తదుపరి అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా డైరక్టర్ (ఈ%ఢ%ఎం) %ఢ% ఆపరేషన్స్ మాట్లాడుతూ%ొ% దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థయైన మన సింగరేణి, దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును గత 134 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకొన్నది. అయితే, ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు ధీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను పాటిస్తుంది అని, ఏ సంస్థ కైనా దాని మనుగడ మరియు పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు ఉత్పత్తి అయిన వస్తు "నాణ్యత " పై ఆధారపడి ఉంటుంది.నాణ్యత అనేది ఒక్క బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా అన్ని డిపార్ట్మెంట్ లలో, వర్క్ షాప్ లలో మరియు ప్రతీ ఒక్క పనిలో కూడా నాణ్యత పాటించాలని తద్వారా అలాగే ఈ నాణ్యతా వారోత్సవాలలో ప్రతీ ఒక్క సింగరేణియుణ్ణి భాగస్వామి చేయాలని కోరారు. అదే విధముగా మనం చేసే బొగ్గు ఉత్పత్తి లో నాణ్యత పాటించి, నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం వలన వినియోగదారుల సంపూర్ణ విశ్వాసాన్ని పొందటం సాధ్యమవుతుందనే విషయాన్ని మనము గ్రహించాలి అని అన్నారు. అదే విధంగా పనిలో కూడా నాణ్యత పాటించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ (ఈ%ఢ%ఎం) %ఢ% ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు తో పాటు కార్పొరేట్ క్వాలిటీ జిఎం ఏ. రవి కుమార్, రీజనల్ క్వాలిటీ జిఎం సుశాంతా సాహ, జిఎం(ఈ%ఢ%ఎం) స్టోర్స్ ఎలిషా, ఎస్ఓ టు డైరక్టర్ కేవి.రావు, డిజిఎం(ఎనలైటికల్) సిహెచ్.శ్రీనివాస రావు, అడిషనల్ మేనేజర్ టి.వినోద్ కుమార్, ఎస్ఈ(ఎస్ఎంఎంసి) మంగిలాల్, క్వాలిటి డిపార్ట్మెంట్ పిఏ ఎన్ఎల్వి ప్రసాద్ మరియు క్వాలిటి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫాసిస్ట్ పాలన కు చరమ గీతం పాడటంతో

ప్రజల నిర్ణయంమేరకు ప్రజాపాలన భూమిని నమ్ముకున్న ఆదివాసీలను బిఆర్ఎస్ వంచనలగచర్ల ఘటన లో బిఆర్ఎస్ పాత్ర కీలకం కెటిఆర్ వైఖరి పై ధ్వజమెత్తిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పదేళ్ల ఫాసిస్టు పాలనకు ప్రజలు చరమగీతం పాడటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ప్రభుత్వం పై పదేపదే విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరిని మార్చుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు, వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశంలో గురువారం మాట్లాడారు. పదేళ్ల బిఆర్ఎస్ హయంలో మీ కుటుంబం ఎంతో దోచుకుందని, భూమిని నమ్ముకున్న ఆదివాసీలను సైతం వంచిందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లో విఫలమైందని ఆక్షేపించారు. పదేళ్ల దోపిడి పాలనపై ప్రజలు కర్రు వాల్చి వాత పెట్టారని ప్రజల అభీష్టం మేరకే ప్రజాస్వామ్యబద్ధంగాకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పేల్చడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కుట్రలు కుతంత్రాలు చెల్లవని లగచర్ల ఘటనే ఇందుకు నిదర్శనమని, ఈ ఘటనలో బిఆర్ఎస్ పాత్ర కీలకమని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగుల పర్వానిని కొనసాగించిందని ఆరోపించారు. మేడిగడ్డ నెర్రెలు బారిందని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతుంటే అదేపనిగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అంటే దేశవ్యాప్తంగా ఉండే భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ప్రణాళిక ప్రకారం లగచర్ల ఘటనలో కలెక్టర్, శాంతిభద్రతలు, రెవిన్యూ వ్యవస్థలపై భౌతిక దాడి చేశారని తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎంతటి వారైనా ఉపేక్షించలేదని, ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, పోలెబోయిన నర్సయ్య యాదవ్, అన్నమయ్య రాము, తదితరులు ఉన్నారు.

# నెహ్రూ కి పిల్లల పట్ల ఉండే మక్కువకు నిదర్శనమే బాలల దినోత్సవం

జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని జువ్వాడి భవన్ లో తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది... ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బ్రిటీష్ వారి పాలన నుండి మన స్వాతంత్ర్యం కోసం సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధుడు అని, దేశం కోసం 15 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపిన మహనీయుడని, భారతదేశ తొలి ప్రధానిగా 16 సంవత్సరాలు ఆయన చేసిన సేవలు దేశ అభివృద్ధికి పునాదులు పడ్డాయి అని, పండిత్‌జీ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు అని, నెహ్రూ పిల్లల పట్ల గాఢమైన వాత్సల్యాన్ని మరియు మక్కువ ఎక్కువ కలిగి ఉండడం మరియు వారితో తన సమయాన్ని గడపడంతో ఆనందించేవారు. పిల్లలను మరియు వారి అమాయకత్వాన్ని గౌరవించడానికి మరియు పిల్లలతో నెహ్రూ గారికి ఉన్న మక్కువ వల్ల నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నమని , ఈ రోజున పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంస్థలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల్స్ గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయ మ్యాకల నర్సయ్య చిట్యాల లక్ష్మీనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయూబ్ రాజు కండ్లె నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక నవంబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేజారె ఆదినారాయణ.గురువారం నాడు ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించడం జరిగింది.ముందుగా పాతగంగారం గ్రామంలో గల అంగన్వాడీ సెంటర్లో మండల వ్యాప్తంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ములకలపల్లి వైఎస్ఆర్ నగరం లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం న్నీ ప్రారంభించి మెరుగైన వైద్యం అందించాలని,ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించడం జరిగింది.మంగపేట మార్కెట్ యార్డ్ వద్ద ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులనుద్దేశించి ప్రసంగించారు.అనంతరం మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల ప్రభుత్వ మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందించారు.శ్రీనివాసపురంలో అనారోగ్యంతో ఉన్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యంతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానన్నారు.అలాగే మూకమామిడి,మంగళిగుట్ట గ్రామాలలో కోండ్రు శివాజీ మడకం వెంకటరత్నం గల వికలాంగులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన లక్షరూపాయల విలువైన రెండు చెక్కులను అందించడం జరిగింది. మంజూరైన నగదును జాగ్రత్తగా వినియోగించుకొని ప్రగతి సాదించాలన్నారు.తిమ్మంపేట గ్రామంలో వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి అధికారుల ద్వారా సమాచారం సేకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలుశాఖల అధికారులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలవన దుర్గా మాతను దర్శించుకున్న ఆగోరీ

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట)





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాతను అఘోరి గురువారం దర్శించుకున్నారు. వనదుర్గమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు, ఆలయ సిబ్బంది ప్రసాదాన్ని అందించారు. వారిని చూసేందుకు భక్తులు, దుకాణ సముదాయాల నిర్వాహకులు ఆసక్తి చూపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ లోకకళ్యాణార్థం దేవాలయాలను దర్శించుకుంటున్నానని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులను అరికట్టడమే కాకుండా దాడులకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హిందువులందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. గో హత్యలను అరికట్టేందుకు ప్రతి హిందువు ముందుకు రావాలని సూచించారు.

## నూతన డిప్యూటి తహసీల్దార్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:



చౌడాపూర్ మండలానికి నూతంగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన డిప్యూటి తహసీల్దార్ వెంకటేష్ చారి ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పుటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చౌడాపూర్ మండలంలో గల వివిధ గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి రైతులకు మేలు చేయాలని డిప్యూటీ తహసిల్దార్ వెంకటేష్ ని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభువులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,నీళ్యా నాయక్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్,వినయ్,మణికంఠ,సాయి, రాజు,శరత్,మదురెడ్డి,రాజారత్నం,ప్రభు,గంగ్యనాయక్,లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమాద రంగారెడ్డికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఎర్రమాద ఉపేందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి ల తండ్రి ఎర్రమాద రంగారెడ్డి దశదినకర్మ సందర్భంగా గురువారం గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నాయకులు ములకలపల్లి గ్రామానికి వెళ్లి ఎర్ర మాద రంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రంగారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహారెడ్డి, జాల మల్లయ్య,వనమాల మహేందర్,కొండపల్లి గిరి,మేడి లింగయ్య,కుందారపు యాదగిరి, పోలేపల్లి పోలేపల్లి యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్ లో రైతుల నిరసన



ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట )

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా ప్రభుత్వం సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. నార్సింగ్ గ్రామం లోని మార్కెట్ యార్డ్ ముందు రహదారి పై గురువారం నిరసన తెలిపి మాట్లాడారు. ధాన్యాన్ని కుప్పలని చాలా రోజులుగా కాపాడుతున్నామని,సమయానికి లారీలు రావడం లేదన్నారు. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ రైతులతో మాట్లాడి వారిని సముదాయించారు. ఈ విషయం పై చరవాణిలో అధికారులతో మాట్లాడారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ లోని రాజశ్రీ గార్డెన్ లో వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పెళ్లికొడుకు లదెళ్ల సురేష్ - కావ్య పెళ్లి కూతురు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితుడు బడుగు రాము తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం.

కూకట్ పల్లి ప్రజా గొంతుక



దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిపారు. ప్రతిభగల విద్యార్థులు చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఏఓ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# బాలల దినోత్సవానికి విద్యార్థుల కోసం ప్రత్యేక బహుమతి!

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



బాలల దినోత్సవం 2024 వేడుకలో, ఎచ్,ఐ,సి, ఎస్.ఎ అకాడమీ నౌనిహాల్ హై స్కూల్ సహకారంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కుటుంబాలందరికీ ఉచిత ప్లానిటోరియం షో ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరుట్ల అధ్యక్షులు రేగుంట రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు పాఠ్య పుస్తకాలు ఆధారంగా జ్ఞానాన్ని పొందాలంటే కాస్త కష్టంగా భావించుకోవచ్చు అదే ఇలాంటి కార్యక్రమాల ద్వారా చూచి ఆనందించడం ద్వారా చిరకాలం విద్యార్థులకు లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు ఈ పాఠశాల యందు ఈవెంట్ తేదీలు 14 నవంబర్ 2024 (బాలల దినోత్సవం) 17 నవంబర్ 2024 వరకు ఉంటుంది కావున ఇతర పాఠశాల విద్యార్థులు కూడా సందర్శించి అంతరిక్షం, నక్షత్రాలు మరియు మరెన్నో అద్భుతాలను అన్వేషించడానికి ఈ ఉత్తేజకరమైన అవకాశాన్ని కోల్పోకండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ రహీం మరియు సిబ్బంది సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ ముసవ్విర్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్ పర్సన్ సమీప బంధువుమృతి ఘన నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య అనిల్ సమీప బంధువు గురువారం రోజున మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ నాయకులు పుప్పల ప్రభాకర్ తిరుమల గంగాధర్ ఎంబేరి నాగభూషణం తదితరులు ఉన్నారు

# నేడే డయల్ యువర్ డి.ఎం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



టీ.జీ.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ సూచన మేరకు కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు (తేదీ 15) శుక్రవారం రోజున ఉదయం పదకొండు గంటల నుండి పన్నెండు గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమంను నిర్వహించ నున్నారు. కావున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు తెలియజేయాలని డిపో మేనేజర్ మనోహర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు 8374534961 ఫోన్ నెంబర్ కి కాల్ చేసి ఏమైనా సమస్యలు ఉంటే తెలిపినచో తగిన సలహాలు సూచనలు ఇవ్వగలరని డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన షాదికాన నూతన కమిటీ

నూతన కమిటీ సభ్యులను సన్మానించిన రాజ్ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాది ఖానా నూతన పాలకవర్గ సభ్యులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎంపికైన చైర్మన్ మహమ్మద్ కరీం తో పాటు నలుగురు సభ్యులు కంరుద్దిన్, జహీర్, షారుఖ్, అబ్బాస్ బేగం లను శాలువాల తో సన్మానించారు ఎమ్మెల్యే. పాలకవర్గ సభ్యులతో పాటు రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసిన వారిలో 20 వ వార్డ్ కౌన్సిలర్ బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, కిరణ్, వహీద్, షాది ఖానా మాజీ చైర్మన్ ఏజాజ్, రహీం లు వున్నారు.

## బిజెపి సంస్థాగతఎన్నికల కార్యశాల.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 14:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో గురువారం బిజెపి సంస్థాగత ఎన్నికల కార్యాశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బూత్ అధ్యక్షుల నుంచి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం ప్రణాళిక నిర్వహించారు. ఈనెల 28వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిజెపి మండల అధ్యక్షులు పెద్దపులి రవి, కొండలరావు,అశోక్ సదుల్లా, గ్రామాల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మేం దాడులకు దిగితే..బీఆర్ఎస్ ?నేతలు బయట తిరగలేరు



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

ప్రతి అభివృద్ధి పనిని బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు.గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ కలెక్టర్ పై దాడి వెనుక కేటీఆర్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాత్ర ఉందన్నారు. మూసీ ప్రక్షాళన వ్యవహారంలోనూ బీఆర్ఎస్ రెచ్చగొట్టేలా అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తోందన్నారు.కులగణన సర్వేను అడ్డుకునేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. ఇటీవల ఎమ్మెల్యే హరీశ్ రావును కేశంపేట పోలీస్ స్టేషన్ కు తరలించిన టైంలోనూ బీఆర్ఎస్?శ్రేణులు పోలీసులపై దాడులకు తెగబడ్డారని, పోలీస్ స్టేషన్ ముందు హంగామా సృష్టించారన్నారు. తాము దాడులకు దిగడం మొదలుపెడితే బీఆర్ఎస్?నేతలు ఎవరూ బయట తిరగలేరని ఆమె హెచ్చరించారు.

# సరస్వతి విద్యానికేతన్ లో ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి  కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం  సరస్వతీ విద్యానికేతన్ లో భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపబడింది. పిల్లలు విచిత్ర వేషధారణతో వేషధారణలో  అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పిల్లల దినోత్సవ సందర్భంగా పిల్లలకి జవహర్ లాల్ నెహ్రూ గొప్పతనం గురించి వివరించారు.ప్రొజెక్టర్ పై జవహార్ లాల్ నెహ్రూ యొక్క జీవిత చరిత్ర ని గురించి వివరించడం జరిగింది. బాలల  దినోత్సవం సందర్భంగా పాఠశాలలో బాలల ఆనందం కోసం వివిధ ఆటలు పాటలు నిర్వహించడం జరిగింది.



# 42వ డివిజన్లో ఘనంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు









ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి :

భారతదేశ మాజీ ప్రధాని "కీ.శే. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ" జయంతి రోజైన ఈ నవంబర్ 14వ తేదీ రోజును బాలల దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నామని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.గురువారం రోజున 42వ డివిజన్ రంగశాయిపేట లోని మాజీ ప్రధాని "కీ.శే. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ" విగ్రహానికి కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" గారు మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, నెహ్రు జయంతి వేడుకలను నిర్వహించినారు.ఈ సందర్భంగా "గుండు చందన పూర్ణచందర్" మాట్లాడుతూ  రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి "శ్రీమతి కొండ సురేఖ మురళీధర్ రావు" గార్ల ఆదేశానుసారం 42 వడివిజన్ రంగశాయిపేటలో నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగినదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రామమూర్తి, బోలుగొడ్డు అనిల్, %వీఎ% బషీర్, విలాసాగరం శ్రీనివాస్, జినుక రమేష్, మునుకుంట్ల చంద్రమౌళి, కర్ర కుమార్, ఆవునూరి కుమార్, పోశాల మల్లికార్జున్, కందగట్ల హరిత, కంచ మల్లయ్య, మజ్జిగ తిరుమల్, శంకేసి అనిల్, పాలకుర్తి సుమన్, కంచ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# 41వ డివిజన్లో ఘనంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి:

భారతదేశ మాజీ ప్రధాని "కీ.శే. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ" జయంతి రోజైన ఈ నవంబర్ 14వ తేదీ రోజును బాలల దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నామని 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ అన్నారు.గురువారం రోజున 41వ డివిజన్ విశ్వనాథ కాలనీ స్టార్ కిడ్స్ స్కూల్ లో   మాజీ ప్రధాని "కీ.శే. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ" చిత్రపటానికి కార్పొరేటర్ " పోశాల పద్మ స్వామి గౌడ్ "డివిజన్ కార్యకర్తలు మరియు లిపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, నెహ్రు జయంతి వేడుకలను నిర్వహించినారు.ఈ సందర్భంగా " పోశాల పద్మ స్వామి గౌడ్ " మాట్లాడుతూ  రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి "శ్రీమతి కొండ సురేఖ మురళీధర్ రావు" గార్ల ఆదేశానుసారం 41వ డివిజన్ విశ్వనాథ్ కాలనీ స్టార్ కిడ్స్ స్కూల్లో  నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగినదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు

ప్రజా గొంతుక /జనగామ  జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఏసి ఫంక్షన్ హాల్లో మంచికట్ల శ్రావణి రాజేష్ (రాజు, రిపోర్టర్) గార్ల ద్వితీయ పుత్రుడు రుద్రేశ్వర్ మొదటి పుట్టిన రోజు వేడుకకి  జనగామ జిల్లా ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని ఆశీర్వదించడం జరిగినది. ఈ వేడుకలలో మంగ శంకర్, కూచన సుప్రీం, ప్రైమ్ వన్ సీఈవో వినయ్, ప్రజా గొంతుక సీఈవో చింతల మధు కృష్ణ, జంగిలి సాయిబాబా, మెట్రో 6 న్యూస్ రిపోర్టర్ జేరిపోతుల శ్యామ్ మరియు తదితరులు పాల్గొనడం జరిగినది.

# లోహిత్ సాయి లోఅరుదైన శస్త్రచికిత్స

## డాక్టర్ ను అభినందించి సన్మానించిన. ఎలికట్టే శ్రీనివాస్ గౌడ్





ప్రజా గొంతుక / సిద్దిపేట /బచ్చన్నపేట.సిద్దిపేట జిల్లా చేర్యాల గ్రామానికి చెందిన మహిళ కడుపు నొప్పితో బాధపడుతున్న మహిళకు సిద్దిపేట లోహిత్ సాయి ఆస్పత్రి వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్స చేశారు బుధవారం ఆస్పత్రి వైద్యులు  భాస్కర్ వివరాలు వెల్లడించారు సిద్దిపేట పట్టణంలో లోహిత్ సాయి ఆస్పత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స చేసి ఒక మహిళ కడుపులో నుండి 9.5 కిలోల గడ్డ తొలగించినట్టు ఆయన తెలిపారు చేర్యాల గ్రామానికి చెందిన మహిళ కడుపునొప్పి రావడంతో పాటు కడుపు ఉబ్బుతుందని గత నాలుగు రోజుల క్రితం ఆస్పత్రికి రాగా ఆమెకు స్కాన్  చేశామన్నారు కడుపులో గడ్డ ఉందని రిపోర్టులో వచ్చిందన్నారు మంగళవారం రాత్రి ఎక్స్ ప్రోర టోరి లాప్రో టోనీ సర్జరీ చేసి ఈ గడ్డను తొలగించామన్నారు ఎవరైనా కడుపు ఉబ్బుగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు పరీక్షలు చేసి చిన్న సైజులో గనుక గడ్డలను గుర్తిస్తే మందులతో న్యాయం చేయొచ్చని చెప్పారు సర్జరీలో తనతో పాటు మత్తు వైద్యులు దేవేందర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ శిరీష సర్జన్ వెంకట్ టెక్నీషియన్లు స్వామి సురేష్ సిద్ధులు సుశీల ఆయమ్మ సిస్టర్స్ శిరీష అంజలి పాల్గొన్నారు ఈ ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ల బృందానికి, బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన ఎలికట్టే శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలియజేశారు.

# భారతదేశ తొలి ప్రధానమంత్రి నెహ్రూ జయంతి వేడుకలు

## ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధానిగా సుధీర్ఘ కాలంపాటు పనిచేసిన నెహ్రూ.. నవంబర్ 14, 1889న ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాదులో మోతీలాల్ నెహ్రూ, స్వరూపరాణి దంపతులకు జన్మించారు. అలహాబాద్‌లో విద్యను అభ్యసించి లా చదవడానికి ఇంగ్లండ్ వెళ్లారు. స్వదేశానికి తిరిగివచ్చిన తరవాత జాతీయోద్యమంలో ప్రవేశించి మహాత్మాగాంధీకి సన్నిహితులయ్యారు.భారతదేశ జాతీయోద్యమ పోరాటంలో పాల్గొని నెహ్రూ పలుమార్లు జైలుశిక్ష అనుభవించారు. ఈయన తండ్రి మోతీలాల్ నెహ్రూ కూడా జాతీయోద్యమ నాయకుడు. జైలులో ఉన్నప్పుడే 'గ్లింప్సెస్ అఫ్ వరల్డ్ హిస్టరీ', 'ది డిస్కవరీ అఫ్ ఇండియా' గ్రంథాలను నెహ్రూ రచించారు. 1929లో భారత జాతీయ కాంగ్రెస్‌కు నాయకత్వం వహించారు. 1936, 1937 చివరిగా 1946లో కూడా కాంగ్రెస్‌కు అధ్యక్షుడయ్యారు. ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించి తొలి ప్రధానమంత్రిగా కీర్తి పొందారు. 1952, 1957, 1962లలో కూడా కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించి మొత్తం 17 సంవత్సరాలు ప్రధానమంత్రి పదవిని నిర్వహించారు అన్నారు.ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, ఆముదాల మల్లారెడ్డి, గిద్దెల రమేష్ , ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, నల్ల మహేందర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, వేముల వెంకట్ గౌడ్, మైపాల్ రెడ్డి, గణపురం నాగేష్, గుర్రపు బాలరాజు,దిడిగా రమేష్, ఎద్దు హరీష్ ,సిరిపాటి రామదాస్, గంగారబోయిన మహేందర్, కళ్లెం రమేష్, బాబు, చింతల కర్ణాకర్, మహిళా నాయకురాలు వేను వందన, నీల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.